తీన్మార్
నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463


# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

teenmaardesk@gmail.com

for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 242 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | సోమవారం | 11 డిసెంబర్ 2023 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.




## సీఎల్పీ కార్యాలయాలు కూల్చి కొత్త భవనాలను నిర్మిస్తాం

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

.. వివరాలు 2లో



## కాంగ్రెస్ నీ గెలిపించిన ప్రజలు తలలు పట్టుకుంటున్నారు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

.. వివరాలు 2లో



## ఓడినా, గెలిచినా కమ్యూనిస్టులు ప్రజల పక్షమే

మాజీ ఎమ్మెల్యే జూలకంటి

.. వివరాలు 2లో



## బస్సులో మహిళకు టికెట్ ఇచ్చిన కండక్టర్

విచారణకు ఆదేశించిన టీఎస్ ఆర్టీసీ

.. వివరాలు 2లో





# ఇక.. లోకల్ ఫైట్!

## జీపీ ఎన్నికలకు కసరత్తు

- ఫిబ్రవరి 1తో ముగియనున్న పాలకవర్గాల పదవీకాలం
- ఈనెల 30లోగా ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు

వివరాలు 2లో



2లో..

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన గ్రామ రెవెన్యూ అధికారుల జేఏసీ

గత ప్రభుత్వం అనాలోచిత విధానంతో గ్రామ రెవెన్యూ వ్యవస్థను రద్దు

అన్యాక్రాంతమై, కబ్జాలకు గురైన ప్రభుత్వ భూముల వివరాలన్నీ అందజేస్తాం



2లో..

## మహిళలకు ఉచిత ప్రయాణం ఆర్టీసీకి పెను భారం

ఆటో కార్మికుల ఉపాధికి దెబ్బ : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



# ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని జిల్లాలకు విస్తరిస్తాం

## మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో రెండు హామీలను అమలు చేసి మాట నిలబెట్టుకున్నామని పొన్నం తెలిపారు. మిగతా హామీలను రాబోయే వంద రోజుల్లో అమలు చేస్తామన్నారు. ప్రజాదర్బార్ ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలకు విస్తరిస్తామని వివరించారు. ఆర్థిక పరిస్థితులపై తర్వలో శ్వేతపత్రం విడుదల చేస్తామని ప్రకటించారు. అనంతరం యశోదా ఆసుపత్రిలో

మిగతా 2 లో

## తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరగా కోలుకోవాలి



తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు, ములుగు జిల్లా ఇంఛార్జీ అచ్చునూరి కిషన్

.. వివరాలు 2లో



## నాయిని రాజేందర్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికిన ప్రజలు, కార్యకర్తలు

.. వివరాలు 2లో

# సమానత్వమే మన మతం

మతాలు వేరైనా భావాలు ఒక్కటే

స్వాములకు అన్నదానం చేసి మత సామరస్యాన్ని చాటిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా



ములుగు, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): భారతదేశం సర్వ మతాలకు నిలయమని, సమానత్వంతో జీవించడమే మనందరి మతమని సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలోని మణికంఠ

మిగతా 2 లో

# ఇక.. లోకల్ ఫైట్

తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. ఇక.. లోకల్ ఫైట్ మొదలు కానుంది. వచ్చే సంవత్సరం జనవరిలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ చర్యలు ప్రారంభించింది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను ఈనెల 30వ తేదీలోగా పూర్తి చేయాలని కలెక్టర్ శశాంక ఆదేశాలు జారీ చేశారు. పాలకవర్గ పదవీకాలం ఫిబ్రవరి 1వ తేదీతో ముగియనుంది. నూతనంగా ఎన్నికైన రాష్ట్రప్రభుత్వం ఎన్నికలకు పచ్చజెండా ఊపడమే తరువాయి. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి గ్రామ పంచా యతీల్లో కొత్తపాలకవర్గ కొలువుదీ-రుతుంది. ఎన్నికల నిర్వహణ కోసం ప్రస్తుతం అమలులో ఉన్న సర్పంచ్, వార్డులు, రిజర్వేషన్లు, ప్రొసీడింగ్‌లు, పోలింగ్ అధికారుల నియామకం కోసం అధికారులు వివరాలు సేకరిస్తున్నారు.




**రిజర్వేషన్లపై ఆసక్తి**

2019లో జరిగిన ఎన్నికల సందర్భంగా సర్పంచ్‌లు, వార్డు సభ్యుల రిజర్వేషన్ల వివరా లను కార్యదర్శుల ద్వారా రాష్ట్రఎన్నికల సంఘం తీసుకున్నారు. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన 2018 గ్రామపంచాయతీ చట్టంప్రకారం ఎన్నికలు నిర్వహిస్తారా లేక నూతన ప్రభుత్వం కొత్తచట్టం తీసుకువస్తుందా అన్నది తేలాల్సి ఉంది. ప్రస్తుత నూతన ప్రభుత్వం కొత్తచట్టాన్ని తీసుకువస్తే పంచాయతీల రిజర్వేషన్‌లతో పాటు వార్డుల రిజర్వేషన్లు కూడా మారనున్నాయి.

**సిబ్బంది విధులు..**

ఎన్నికల నిర్వహణ మూడు దశల్లో నిర్వహించనున్నట్లు తెలుస్తుంది. ఎన్నికల నిర్వహణకు రెండు విడతల కోసం మొదట సిబ్బందిని నియమించాలి. మొదటి దశలో పాల్గొన్న సిబ్బంది 3వ విడత పాల్గొంటారు. ముసాయిదా రూపకల్పనలో భాగంగా ప్రొసిడింగ్ అధికారులు పోలింగ్ అధికారులను నియమించాల్సి ఉంటుంది. సాధ్యమైనంత వరకు గెజిటెడ్ అధికారులను ప్రొసీడింగ్ అధికారులుగా నియమించాలి. వారు పూర్తిస్థాయిలో లేకపోతే స్కూల్ అసిస్టెంట్‌లను నియమించాల్సి ఉంటుంది. ప్రతీ 200 మంది ఓటర్లకు ఒక ప్రొసీడింగ్ అధికారి, ఒక పోలింగ్ అధికారిని నియమించాల్సి ఉంటుంది. అత్యవసర పరిస్థితుల్లో 20 శాతం సిబ్బందిని అదనంగా అందుబాటులో ఉంచుకోవాలి. ఇటీవల నిర్వహించిన శాశనసభ ఎన్నికల్లో విధులు నిర్వర్తించిన వారిని కూడా ఈ ఎన్నికల్లో నియమించుకుంటారు. ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్‌లు, ఎయిడెడ్ పాఠశాలల ఉద్యోగులను పోలింగ్ సిబ్బం దిగా నియమించుకోవచ్చని ఎన్నికల కమిషన్ సూచించింది. గ్రామ పంచా యతీల్లో ఒక్కో వార్డుకు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తారు. వార్డులో 650 మంది ఓటర్లు ఉంటారు. అదనంగా ఉంటే మరో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తారు.

## తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరగా కోలుకోవాలి

ములుగు, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): గత కొన్ని రోజుల క్రితం తన ఎర్రవల్లి ఫాం హౌస్ లో కాలు జారి క్రింద పడి యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరగా కోలుకోని రాష్ట్రంలో ఏర్పాటు అయిన కాంగ్రెస్ పార్టీ, ప్రజా ప్రభుత్వానికి సహకరిస్తూ ప్రజా సమస్యలపై, అసెంబ్లీలో మాట్లాడాలని, తెలంగాణ నాలుగున్నర కోట్ల ప్రజల సమస్యలపై, వారి అభివృద్ధే లక్ష్యంగా, ప్రజల పక్షాన ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరుతూ ఆ భగవంతుడి దయవల్ల త్వరగా కోలుకోని ప్రజల పక్షాన నిలబడాలని తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు, ములుగు జిల్లా ఇంఛార్జీ అచ్చునూరి కిషన్ తెలియచేశారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన గ్రామ రెవెన్యూ అధికారుల జేఏసీ

హైదరాబాద్, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల జేఏసీ కలిశారు. ఈ సందర్భంగా వీఆర్వో వ్యవస్థ రద్దయినప్పటి నుండి ఇప్పటి వరకు అన్యాక్రాంతమై, కబ్జాలకు గురైన ప్రభుత్వ భూముల వివరాలన్నీ ముఖ్యమంత్రికి అందజేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం అనాలోచిత విధానంతో గ్రామ రెవెన్యూ వ్యవస్థను రద్దు చేసి ప్రజలకు అనేక ఇబ్బందులను గురిచేసిందని వారు పేర్కొన్నారు. దరిద్రమైన ధరణి వెబ్ సైట్ ద్వారా ఖరీదైన భూముల వివరాలన్నీ అన్యక్రాంతం చేశారని జేఏసీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు.

## ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని జిల్లాలకు విస్తరిస్తాం : పొన్నం



మొదటి పేజీ తరువాయి

చికిత్స పొందుతున్న కేసీఆర్‌ను పొన్నం ప్రభాకర్ పరామర్శించారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ రెండు గ్యారంటీలకు శ్రీకారం చుట్టామని ఇదే ఒరవడిలో మిగతా వాటిని అమలుచేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అందరికంటే ప్రాధాన్యత కల్గిన మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం హామీని అమలు చేశాం. 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను ప్రజాదర్బార్ ద్వారా తెలుసుకుంటామని తెలిపారు. కేసీఆర్ పాలనలో సమస్యలు చెప్పుకునే పరిస్థితి లేకుండా పోయిందన్న మంత్రి, ఆ పరిస్థితిని ప్రజాదర్బార్‌తో పూర్తిగా మార్చేశామని స్పష్టం చేశారు. ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని జిల్లాలకు విస్తరిస్తామని పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ప్రజా సమ-స్యలను పరిష్కరించడం కోసం మరింత ప్రాధాన్యం ఇస్తామన్నారు. మాజీ మంత్రులు అప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం విడ్డూరంగా ఉందన్నారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాలలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై శాఖలవారీగా శ్వేతపత్రం విడుదల చేస్తామని పొన్నం తెలిపారు. శ్వేతపత్రం ద్వారా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రజలకు వివరిస్తామని ప్రజలకిచ్చిన హామీలను వెనక్కి తగ్గకుండా పరిష్కరిస్తామని ప్రకటించారు.

## మహిళలకు ఉచిత ప్రయాణం ఆర్టీసీకి పెను భారం

తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేస్తుంది. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. శనివారం ఈ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిచారు. అయి-తే ఉచిత ప్రయాణం కారణంగా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికి మొగ్గుచూపుతున్నారు. దీంతో ఆటో కార్మికులపై ప్రభావం పడింది. మహిళా ప్రయాణికులు ఆటోలు ఎక్కడంలేదని వారు వాపోతున్నారు. దీనిపై బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు. ఇప్పుడిప్పుడే నష్టాల్లో నుంచి బయటికొస్తున్న ఆర్టీసీ మీద మహిళలకు ఉచిత ప్రయాణం హామీ అమలు పెను భారాన్ని మోపుతుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. సామాజిక మాధ్యమం ఎక్స్ ద్వారా ఆయన స్పందించారు. ఉచిత ప్రయాణం దాదాపుగా 50 వేల మంది ఆర్టీసీ కార్మికుల జీవితాలపై ప్రభావం చూపబోతుందన్నారు. అంతే కాకుండా చాలా గ్రామాలకు ఆర్టీసీ బస్సులు తెలంగాణ వచ్చినప్పటి నుంచి రకరకాల కారణాల వల్ల బంద్ పెట్టారన్నారు. ఇప్పుడు మళ్లీ ఆ సర్వీసులను పునరుద్ధరిస్తారా? అన్నది ప్రశ్నార్థకంగా మిగిలిందన్నారు. అదే విధంగా లక్షలాది మంది ఆటో డ్రైవర్లు తమకు తగినంత ప్యాసింజర్లు దొరకక రోడ్ల మీద పడతామేమోనని భయపడుతున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఊర్లల్లో తగిన పని దొరక్క పట్టణాలకు వలస వచ్చి రేకుల షెడ్లలో ఉంటూ కిరాయి ఆటోలను నడుపుతూ పొట్టగడుపుకుంటున్న ఆటో డ్రైవరు సోదరులను ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయడం గొప్ప విషయమే అయినా ఆటో డ్రైవర్ల బతుకులు రోడ్డున పడే ప్రమాదముందని తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో 15 లక్షల మంది డ్రైవర్లున్నారన్న ఆయన... వారి కుటుంబ సభ్యులతో కలిపి 40 లక్షల మంది పరోక్షంగా ఈ రంగంపై ఆధారపడి ఉన్నారన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉన్నదని వాపోయారు. శనివారం తెలంగాణ ఆటో మోటార్స్ డ్రైవర్స్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు జీవనభృతి కింద నెలకు రూ.15 వేలు అందించాలని కోరారు. ప్రభుత్వం తమను ఏదో విధంగా ఆదుకోవాలని వేడుకున్నారు.

## సమానత్వమే మన మతం

మొదటి పేజీ తరువాయి

కుటీరంలోని అయ్యప్ప స్వాములకు సబ్ రిజిస్ట్రార్ తస్లీమా (అన్నదానం) భిక్ష చేసి మత సామరస్యాన్ని చాటుకున్నారు. అయ్యప్ప దీక్షదారులకు (అన్నదానం) భిక్ష చేపట్టిన తస్లీమా, వారి మధ్యలో కూర్చొని సహంపక్తి భోజనం చేశారు, అనంతరం తానే స్వయంగా విస్తారాకులు తీశారు. భారతదేశం విభిన్న సాంస్కృతిక సాంప్రదాయాలకు ప్రతీక అని, మతాలు వేరైనా భావాలు భావాలు ఒక్కటేనని తస్లీమా అన్నారు.
మతం కన్న మానవత్వం గొప్పదని, మనమంతా మనుషులమని, ఐక్యమత్యంగా ఉంటూ స్నేహ భావంతో మెలగాలని తస్లీమా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటీర గురు స్వామి రమేష్, స్వాములు,తదితరుల ఉన్నారు.



## సీఎల్పీ కార్యాలయాలు కూల్చి కొత్త భవనాలను నిర్మిస్తాం

తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): సీఎల్పీ కార్యాలయాలు కూల్చి కొత్త భవనాలను నిర్మిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. కొత్త కౌన్సిల్ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి ఆదేశించారని ఆయన స్పష్టం చేశారు. అతి త్వరలోనే కొత్త కౌన్సిల్ భావన నిర్మాణం చేపడతామని పాత భవనం ఆవరణలోనే ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. సచివాలయంలో రోడ్లు భవనాలు శాఖ మంత్రిగా కోటిరెడ్డి వెంకటరెడ్డి ఇవాళ బాధ్యతలను స్వీకరించారు. మొత్తం తొమ్మిది దసరాలపై సంతకాలు చేశారు వీటిలో నల్లగొండ నుంచి ధర్మాపురం ముచంపల్లి రహదారిని నాలుగు లైన్లుగా చేయడం కోడంగల్ దుద్యాల రహదారి విస్తీర్ణానికి సంబంధించిన దత్రాలు ఉన్నాయి. రానున్న రెండు లేదా మూడు ఏళ్లలో రహదారుల విస్తీర్ణానికి చర్యలు తీసుకుంటామని ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కోటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. మరోవైపు కోమటిరెడ్డి వెంకటరెడ్డి రేపు ఢిల్లీకి వెళ్ళనున్నారు. ఢిల్లీలో తన లోక్సభ స్థానానికి రాజీనామా చేయనున్నారు వెంకటరెడ్డి. రేపు ఢిల్లీకి వెళ్ళను నేపథ్యంలోనే కోమటిరెడ్డి పై రకరకాల రూమర్స్ వినిపిస్తున్నాయి.

## కాంగ్రెస్‌నీ గెలిపించిన ప్రజలు తలలు పట్టుకుంటున్నారు

తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): కర్ణాటకలో కాంగ్రెస్ నీ గెలిపించిన ప్రజలు తలలు పట్టుకుంటున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజలు బుద్ధి చెబుతారని సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీలో చర్చించి బీజేపీ పక్షనేతను నిర్ణయిస్తామన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో ఫైళ్ళ మాయం పైన ప్రభుత్వం వెంటనే సమగ్ర దర్యాప్తు చేయాలన్నారు. బాధ్యులు ఎంతటి వారైనా చర్యలు తీసుకోవాలన్నారు. గత మూడు రోజులుగా జార□ండ్ రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ సాహు ఇంటి పై ఐటి అధికారుల దాడులు జరగాయన్నారు. దేశం మొత్తం విస్తు పోయేలా 290 కోట్లు దొరికాయన్నారు. ఇప్పటి వరకు 40కి పైగా సంచులు లెక్క బెట్టారని అన్నారు. ఇంకా 90 కి పైగా సంచులు లెక్కబెట్టల్సి ఉందన్నారు. గతంలో ఎప్పుడు కూడా ఎక్కడా ఇంత పెద్ద అమౌంట్ దొరకలేదన్నారు. ఆ డబ్బును లెక్క బెట్టడనికి కౌంటింగ్ మిషన్స్ కూడా సరిపోవడం లేదన్నారు. ఎలక్షన్ కమీషన్ కి చూపించిన ఆస్తి చాలా తక్కువ అన్నారు. కానీ ఇక్కడ లెక్కబెట్టలేని సంపద దొరకడం చూస్తే ఎంత అవినీతి చేస్తున్నారో అర్థం అవుతుందని తెలిపారు. అతని వద్ద ఉన్న దస్తావేజులు అక్కడ ఉన్న దన్నుకు పొంతన లేకుండా ఉందని తెలిపారు. ఇంకా వివిధ బ్యాంకులలో 7 కు పైగా లాకర్స్ ఉన్నట్లు అధికారులు గుర్తించారన్నారు. అక్రమ సంపాదనకు సంబందించిన వివరాలు ఉన్న కంప్యూటర్స్ అల్మరలో గుర్తించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎంపీగా ఉన్న ధీరజ్ సాహు రాహుల్ గాంధీకి అత్యంత సన్నిహితుడని సంచలన వ్యాఖ్యలు చేశారు. చిన్న చిన్న విషయాలకు స్పందిస్తూ ట్విట్టర్ లో పోస్టులు పెట్టే రాహుల్ ఇప్పుడు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. లోక్ సభ ఎన్నికల్లో మూడు సార్లు ఓడిపోయినా కూడా ధీరజ్ సాహు ను మూడు సార్లు రాజ్యసభ ఎన్నుకున్నారని వ్యంగాస్త్రం వేశారు. ధీరజ్ సాహు పై ఎందుకు అంత ప్రేమ చూపిస్తున్నారో రాహుల్ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. గతంలో కూడా అవినీతికి పాల్పడి కాంగ్రెస్ పార్టీ మంత్రులుగా ఉన్న వ్యక్తులే తీహార్ జైల్లో ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అవినీతి చేసే ముఖ్య మంత్రులను, ఎంపీ లను ఏటిఎం లు గా మార్చుకుందని తెలిపారు. కాంగ్రెస్ ఎక్కడ అధికారం లో ఉంటే అక్కడ అవినీతి మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుందని తెలిపారు.

## ఓడినా, గెలిచినా కమ్యూనిస్టులు ప్రజల పక్షమే

సూర్యాపేట, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ వైపు నుండి జరిగిన లోపల సమీక్షించుకొని, జరిగిన పొరపాట్లను సరిదిద్దుకుంటామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంవిఎన్ భవన్ లో జరిగిన పార్టీ జిల్లా కమిటీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బీఆర్ఎస్ పార్టీని ఓడించాలనే పార్టీ క్యాడర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి,అక్కడక్కడ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేశారన్నారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య పోటీగా ఓటర్లు చూశారు తప్ప మూడవ పార్టీకి అవకాశం ఇవ్వలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు సక్రమంగా అమలు చేయకపోవడం, నిరంకుశంగా వ్యవహరించడం,కుటుంబ పాలన,అవినీతి,నిధుల దుర్వినియోగం,స్థానిక ఎమ్మెల్యేలపై ఉన్న వ్యతిరేకత కారణంగా బీఆర్ఎస్ ఓటమి పాలైందన్నారు.సిపిఎం, ప్రజా సంఘాల నుండి రావలసిన ఓట్లను ఎన్నికల్లో నిలబెట్టలేక పోయామన్నారు.ఇది బలహీనతగా గుర్తించవలసిన అవసరం ఉందన్నారు.దీనిపై పార్టీ ఆత్మపరిశీలన చేసుకొని ముందుకు సాగవలసి ఉందన్నారు.బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలకు సంబంధించిన వారు విచ్చలవిడిగా డబ్బు, మద్యం,మటన్,చికెన్ పంచి పెట్టారన్నారు. అనేక రకాలుగా ప్రలోభాలకు గురిచేసి ఓట్లను ఆకర్షించే విధంగా చేశారన్నారు. అక్కడక్కడా వివిధ గ్రామాలలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పార్టీ నిర్ణయానికి భిన్నంగా ఇతర అభ్యర్థులకు ప్రచారం చేశారని,వారికి ఓట్లు వేయించారని వారిపై పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంటుందన్నారు. పార్టీకి ద్రోహం చేసినవారు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.పార్టీ క్యాడర్ మరింత ప్రజలకు దగ్గరకు కావాలన్నారు. ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడాలని పార్టీ నిర్మాణాన్ని చక్కదిద్దుకోవాలని సూచించారు.కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి అభినందనలు తెలియజేస్తున్నామని, ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అన్నింటిని చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ చేసే ప్రతి మంచి పనికి సిపిఎం మద్దతు సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. కమ్యూనిస్టులకు ఓట్లు,సీట్లు ముఖ్యం కాదని,ప్రజా సమస్యలకే అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు.ఓడినా, గెలిసినా ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరిగే పోరాటంలో ముందు వరుసలో ఉంటామన్నారు.

## బస్సులో మహిళకు టికెట్ ఇచ్చిన కండక్టర్



తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): తెలంగాణ వ్యాప్తంగా శ ని ఎా ం ం మధ్యాహ్నం నుంచి మహిళలకు ఉచిత బస్సు సర్వీస్ పథకం అమల్లోకి వచ్చింది. ఈ పథకం కింద తెలంగాణ మహిళలు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చు. అయితే నిజామాబాద్ జిల్లాలో ఓ మహిళకు విచిత్ర పరిస్థితి ఎదురైంది. ఓ కండక్టర్ ఆమెకు రూ.90 టిక్కెట్టు జారీ చేశారు. ఇప్పుడు ఈ వార్త సోషల్ మీడియాలో వైరల్ కావడంతో టీఎస్ ఆర్టీసీ దీనిపై విచారణ జరిపేందుకు సిద్ధమైంది. టీఎస్ ఆర్టీసీకి చెందిన బస్సు నిజామాబాద్ నుంచి బోధన్ కు వెళ్తోంది. అందులో ఓ మహిళ బస్సులో ఎక్కింది. అయితే ఉచితం ప్రయాణం ఉన్నప్పటికీ కండక్టర్ ఆమెకు టిక్కెట్ ఇచ్చారు. రూ.90 టిక్కెట్ జారీ చేశారు. టిక్కెట్ ఎందుకు ఇచ్చారని, డబ్బులు తిరిగి ఇవ్వాలని ఓ వ్యక్తి ప్రశ్నిస్తూ వీడియో తీశాడు. అయితే దానికి కండక్టర్ నిరాకరించారు. అయితే ఆ వీడియోను అతడు సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఉచిత బస్సు ప్రయాణం ఉన్నప్పటికీ ఓ మహిళకు కండక్టర్ రూ.90 టిక్కెట్ ఇచ్చారని, ఈ బస్సు నిజామాబాద్ నుంచి బోధన్ వెళ్తోందని చెబుతున్నారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అయితే దీనిపై టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పందించారు. ఈ ఘటనపై విచారణకు ఆదేశించామని ఆయన 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. అందులో "నిజామాబాద్ జిల్లా బోధన్ డిపో పరిధిలో ఒక మహిళకు టికెట్ జారీ చేసిన ఘటనపై విచారణకు ఆదేశించాం. సంబంధిత కండక్టర్ ను డిపో స్పేర్ లో ఉంచడం జరిగింది. విచారణ అనంతరం ఆయనపై శాఖపరమైన చర్యలను సంస్థ తీసుకుంటుంది అని పేర్కొన్నారు.

## నాయిని రాజేందర్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికిన ప్రజలు, కార్యకర్తలు

వరంగల్, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శాసనసభలో శాసన సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసి మొట్ట మొదటి సారిగా ఆదివారం రోజు హన్మకొండకు రాగా ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డికి పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతూ ఉదయం డీజిల్ కాలని (ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్) దగ్గరి నుండి హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు భారి ర్యాలితో విజయోత్సవ కార్యక్రమం నిర్వహించబడింది.